News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :218 | ఖమ్మం | గురువారం సెప్టెంబర్ 18, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## తెలంగాణ సాయుధ పోరాటం చాలా గొప్పది

### ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

- పబ్లిక్ గార్డెన్స్ లో జరిగిన ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అపూర్వమన్న సీఎం
- మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వెల్లడి
- రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న సీఎం

వివరాలు 2లో..

## భాష, జ్ఞానం, నైపుణ్యాల

# కలబోతగా విద్య

### దేశానికి దిక్సూచిలా ఉండేలా విద్యా విధానాన్ని రూపొందించండి: సీఎం ఆదేశం

క్షేత్రస్థాయి పరిస్థితులకు, భవిష్యత్తు అవసరాలకు తగినట్లుగా రూపొందించనున్న తెలంగాణ విద్యా విధానం(టెప్) దేశానికి దిక్సూచిలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులు, విద్యావేత్తలకు సూచించారు. ప్రస్తుత విద్యా విధానంలో భాష ఉన్న వారి వద్ద జ్ఞానం లేదని, జ్ఞానమున్న చోట భాష లేదని, ఆ రెండూ ఉన్న వారి వద్ద నైపుణ్యాలు లేవని... ఈ మూడింటి మేళవింపుగా విద్యను అందించే లక్ష్యంతో రాష్ట్ర విద్యా విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. టెప్(తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ) నివేదిక రూపకల్పనపై సచివాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో విద్యారంగంపై ఇప్పటివరకు చేసిన దాంతో తాము సంతృప్తి చెందడం లేదని, ప్రాథమిక స్థాయి నుంచి వర్సిటీ విద్య వరకు సమూల ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆయన మాటల్లో ముఖ్యాంశాలివీ...

**గతంలో భూములు, నిధులు...**

ఇప్పుడు చదువు



పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు గతంలో భూములను, నిధులను పంచేవి. ఇప్పుడు పంపకానికి భూములు, తగినన్ని నిధులూ లేవు. ప్రస్తుత కాలంలో పేదరిక నిర్మూలనకు విద్య తప్ప మరో ఆయుధం లేదు. సరళీకృత ఆర్థిక వ్యవస్థ అమల్లోకి వచ్చాక దేశ, విదేశాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా అందుబాటులోకి వచ్చాయి. విద్యా ప్రమాణాలు మాత్రం ఆ స్థాయిలో పెరగలేదు. ఫలితంగా అవకాశాలను అందిపుచ్చుకోవడంలో విఫలమవుతున్నాం. రాష్ట్రం నుంచి ఏటా లక్ష మంది ఇంజినీరింగ్ విద్యార్థులు బయటకు వస్తుంటే... వారిలో 10% మందికి కూడా ఉద్యోగాలు దక్కడం లేదు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఏటికేడు విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. ప్రైవేట్ బడుల్లో నర్సరీ నుంచి తరగతులుంటే... ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి మొదలవుతున్నాయి. నర్సరీలో చేరిన వారు తిరిగి ప్రభుత్వ పాఠశాలల వైపు చూడటంలేదు. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యా విధానం రూపొందించాలి.

వివరాలు 2లో..

### జనంలోకి ఎప్పుడు రావాలో

## కేసీఆర్‌కు తెలుసు



- సరైన సమయంలో జనంలోకి వస్తారన్న కేటీఆర్
- ముఖ్యమంత్రి నియంతలా వ్యవహరిస్తున్నారని విమర్శ
- పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా తయారయిందని వ్యాఖ్య

వివరాలు 2లో..

## లీకేజ్ లతో మద్యం ఆదాయానికి గండి ? వైసీపీ ఆరోపణలు..!



తాడేపల్లి, సెప్టెంబర్ 17: రాష్ట్రం లో కూటమి సర్కార్ గతేడాది కొత్త మద్యం విధానాన్ని అమల్లోకి తెచ్చింది. గత వైసీపీ ప్రభుత్వం తమ చేతుల్లోకి తీసుకున్న మద్యం వ్యాపారాన్ని తిరిగి ప్రైవేటు వారికి అప్పగించింది. మద్యం వ్యాపారంలో అవినీతిని అడ్డుకునేందుకు పూర్తి పారదర్శక విధానం అమలు చేస్తున్నట్లు చెప్పుకుంటోంది. ఇలాంటి సమయంలో పెరగాల్సిన మద్యం ఆదాయాలు ఆశించిన మేర లేకపోవడం పై

వివరాలు 2లో..

## తీన్మార్ మల్లన్న

# కొత్త పార్టీ...

- తీన్మార్ మల్లన్న నుంచి కొత్త రాజకీయ పార్టీ ప్రకటన
- 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం
- పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న
- అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం
- ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం




:తెలంగాణ రాజకీయ యవనికపై మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించారు. 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ) పేరుతో తమ పార్టీని ప్రజల ముందుకు తీసుకొచ్చినట్టు ఆయన అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న తాజ్ కృష్ణా హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. ఎరుపు, ఆకుపచ్చ రంగుల కలయికతో ఈ జెండాను రూపొందించారు. పార్టీ స్థాపనతో పాటు, కీలకమైన రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఆయన ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా తీన్మార్ మల్లన్న బాధ్యతలు చేపట్టనున్నారు.

వివరాలు 2లో..

## హైదరాబాద్‌ను హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్తాం: సీఎం

- సీఎం రేవంత్ రెడ్డికి సమస్యలు విన్నవించిన సినీ కార్మిక సంఘాల నేతలు
- సినీ పరిశ్రమను మెరుగైన దశకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందన్న సీఎం రేవంత్ రెడ్డి
- కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని వెల్లడి

'ఈ ప్రభుత్వం మీది.. మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత నాది. నేను కార్మికుల వైపు ఉంటా. అదే సమయంలో రాష్ట్ర ప్రయోజనాలు కూడా ముఖ్యం. సమ్మె జరుగుతుంటే చూస్తూ ఊరుకోలేం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌ను హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రితో తెలుగు సినీ పరిశ్రమ ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధులు బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో కుండపోత వర్షం..

### రోడ్లపై భారీ ట్రాఫిక్.. పలు చోట్ల ఇళ్లలోకి వరద

- హైదరాబాద్‌లో కుండపోత... గంటల తరబడి ట్రాఫిక్‌లో తీవ్ర అవస్థలు
- రోడ్లపై నీరు చేరడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్
- మియాపూర్‌లో అత్యధికంగా 9.7 సెం.మీ. వర్షపాతం నమోదు
- బంగాళాఖాతంలో అల్పపీడనమే కారణమన్న వాతావరణ శాఖ
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు జీహెచ్ఎంసీ హెచ్చరిక

వివరాలు 2లో..





## అందరికీ కృతజ్ఞతలు

- దేశ విదేశాల నుంచి ప్రధాని మోదీకి వెల్లువెత్తిన జన్మదిన శుభాకాంక్షలు
- మోదీ జన్మదినోత్సవాన్నిపురస్కరించుకుని దేశ వ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ
- జనశక్తికి కృతజ్ఞతలు అంటూ ప్రధాని మోదీ ట్వీట్

వివరాలు 2లో..

### ఆరోగ్యశ్రీ సేవలు పునరుద్ధరించండి..

## పేదలు ఇబ్బంది పడుతుండ్రు

- మానవీయ కోణంలో ఆలోచన చేయాలె
- ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ రిక్వెస్ట్



ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలని ప్రైవేటు హాస్పిటల్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య శ్రీ నిలిపి వేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ ఉచిత పరిమితి రూ.5 లక్షల నుంచి

వివరాలు 2లో..

## ఈవీఎంలపై గుర్తులతో పాటు

# అభ్యర్థి కలర్ ఫోటో..

### ఈవీఎంల పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

- ఈవీఎం బ్యాలెట్ పేపర్ల డిజైన్‌లో ఎన్నికల సంఘం మార్పులు
- రంగుల్లో, పెద్ద సైజులో అభ్యర్థుల ఫోటోలు
- బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి కొత్త విధానం అమలు
- ఓటర్ల సౌకర్యార్థం, గందరగోళాన్ని నివారించేందుకు ఈసీ నిర్ణయం
- అసెంబ్లీ ఎన్నికలకు పింక్ రంగు పేపర్ వాడకం
- గత 6 నెలల్లో ఈసీ తెచ్చిన 28 సంస్కరణల్లో ఇదొకటి




వివరాలు 2లో..

## కారును ఢీ కొట్టిన టిప్పర్..

## నెల్లూరు జిల్లాలో ఏడుగురు దుర్మరణం

- నెల్లూరు జిల్లా సంగం మండలం పెరమన వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- టిప్పర్, కారు ఢీకొని ఏడుగురు అక్కడికక్కడే మృతి
- మృతుల్లో ఓ చిన్నారి కూడా.. పెరమనలో విషాదఛాయలు
- ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు
- బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని అధికారులకు ఆదేశం

రాంగ్ రూట్ లో దూసుకు వచ్చిన ఓ టిప్పర్ లారీ ఎదురుగా వస్తున్న కారును ఢీ కొట్టింది. దీంతో కారులోని ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే చనిపోయారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఈ రోజు ఉదయం చోటుచేసుకుందీ ఘోర ప్రమాదం. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై ఈ ఘోర ప్రమాదం జరిగింది.

వివరాలు 2లో..



## నిరుద్యోగులకు అండగా ఉంటా



- ఉద్యోగాల భర్తీ కోసం నిరుద్యోగ యువత డిమాండ్లు
- నిరుద్యోగులకు అండగా ఉంటానన్న రాజగోపాల్ రెడ్డి
- నిరుద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళతానని హామీ

వివరాలు 2లో..

# నిరుద్యోగులకు అండగా ఉంటా

రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ కోసం నిరుద్యోగ యువత చేస్తున్న డిమాండ్లకు మద్దతు పలుకుతున్నానని అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.నిరుద్యోగుల ఆందోళన సరైనదేనని పేర్కొన్న రాజగోపాల్ రెడ్డి, వారికి దారి చూపి, కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అమరవీరుల సాక్షిగా తాను యువతకు అండగా నిలుస్తానని, వారి సమస్యలు వినడానికి తానే స్వయంగా వస్తానని భరోసా ఇచ్చారు. నిరుద్యోగుల నిరసనలకు తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన ప్రకటించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడంలో యువత పోషించిన పాత్రను ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్-1 పరీక్షల్లో జరిగిన అవకతవకలతో పాటు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న ఏ సమస్యనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగకూడదన్న ఉద్దేశంతోనే సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని, ఆ స్ఫూర్తితోనే యువతకు న్యాయం జరగాలని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆరోగ్యశ్రీ సేవలు పునరుద్ధరించండి.. పేదలు ఇబ్బంది పడుతుండ్రు

-మొదటిపేజీ తరువాయి

రూ. 10 లక్షలకు పెంచడంతో పాటు ప్రైవేటు ఆసుపత్రులకు రూ.1,779 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. 2014-23 నవంబర్ వరకు సగటున నెలకు రూ.57 కోట్ల చెల్లించగా 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు సగటున రూ.75 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపు లు జరుపుతున్నారని, ఇప్పటికే రూ.100 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. పెండింగ్ డబ్బులు విడతల వారిగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినందున.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని ప్రైవేటు హాస్పిటల్ యాజమాన్యా లను కోరారు.

## ఈవీఎంలపై గుర్తులతో పాటు అభ్యర్థి కలర్ ఫోటో..

న్యూ ఢిల్లీ: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఈవీఎం బ్యాలెట్ పేపర్లు చదివేందుకు మరింత సులువుగా ఉండేలా నిబంధనలను ఈసీఐ సవరించింది. తొలిసారి ఈవీఎం లపై గుర్తులతో పాటు అభ్యర్థుల కలర్ ఫోటోలు కూడా ఉండబోతున్నాయి. సీరియల్ నెంబర్లను కూడా ప్రముఖంగా డిస్‌ప్లే చేయనున్నారు. తొలిసారిగా బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి ఈ కొత్త నిబంధనలు అమలు లోకి రానున్నాయి. కాండక్ట్ ఆఫ్ ఎలక్షన్ రూల్స్ 1961 లోని 49 బి నిబంధన ప్రకారం ఎన్నికల కమిషన్ ప్రస్తుత నిబంధనలను సవరించింది. డిజైన్, ఈవీఎం బ్యాలెట్ పేపర్ల ప్రిటింగ్ మరింత స్పష్టతగా, రీడబిలిటీ ఉండేలా నిర్ణయం తీసుకుంది. ఎన్నికల ప్రక్రియను మెరుగుపరచడం, ఓటర్లకు మరింత సౌలభ్యం పెరిగేందుకు ఈసీ ఐ గత ఆరు నెలలుగా కసరత్తు చేస్తోంది. ఈసీ ఐ కొత్త నిబంధనల ప్రకారం ఈవీఎం బ్యాలెట్ పేపర్ల పై అభ్యర్థుల ఫోటోలు కలర్‌లో ముద్రిస్తారు. ఫోటో స్పేస్‌లో నాలుగింట మూడు వంతులు అభ్యర్థి ఫోటో ఉంటుంది. అభ్యర్థులు, నోటా సీరియల్ నెంబర్లు ఇంటర్నేషనల్ ఫారమ్ ఆఫ్ ఇండియన్ న్యూమరల్స్ పద్ధతిలో ప్రింట్ చేస్తారు. స్పష్టత కోసం అక్షరాకృతి పరిమాణం 30 గా, బోల్డ్‌లో ఉంటుంది. ఈవీఎం బ్యాలెట్ పేపర్లు 70 జీఎస్ఎం పేపర్ పై ముద్రిస్తారు. అసెంబ్లీ ఎన్నికల కోసం నిర్దిష్ట ఆర్జీబీ విలువలున్న పింక్ కలర్ పేపర్‌ను ఉపయోగిస్తారు. ఈ అప్‌గ్రేడెట్ ఈవీఎం బ్యాలెట్ పేపర్లను బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే అమల్లోకి తీసుకువస్తారు.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం..

హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం నుంచి భారీ వర్షం కురుస్తూనే ఉంది. ముషీరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో కుండపోత వర్షం పడింది. దీంతో పలు కాలనీల్లో వరద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, సనత్‌నగర్, కృష్ణానగర్, మియాపూర్, చందానగర్, మాదాపూర్, రాయదుర్గం, కేపీహెచ్‌బీ, సుచిత్ర, గండి మైసమ్మ, దుండిగల్ కాప్రా, ఏఎస్‌రావు నగర్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. యూసుఫ్‌గూడా కృష్ణానగర్ బి బ్లాక్‌లో వరద నీరు ఉద్ధృతంగా ప్రవహించడంతో వాహనదారులు, వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మాదాపూర్-హైటెక్ సిటీ చౌరస్తా వద్ద భారీ వర్షంతో ట్రాఫిక్ జామ్ అయింది. రాయదుర్గం, అమీర్‌పేట, బంజారాహిల్స్ ఐకియా మార్గంలో తదితర ప్రాంతాల్లో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. మియాపూర్- చందానగర్ నగర్ మార్గంలో రహదారిపై మోకాలిలోలు నీరు నిలిచిపోయింది. దీంతో ముంబయి జాతీయ రహదారిపై 3 కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి.

**ఐకియా వద్ద**

భారీ వర్షాల నేపథ్యంలో వరద ప్రవాహంతో పలు చోట్ల ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. అమీర్‌పేట్‌లోని గాయత్రి నగర్‌లో ఇళ్లలోకి వరద నీరు చేరింది. సీతాఫల్ మండిలో ప్రహరీ గోడ కూలింది. సురేష్ థియేటర్ సమీపంలో ఆటోపై గోడ కూలింది. ఆ సమయంలో ఎవరూ లేక పోవడంతో పెను ప్రమాదం తప్పింది. రామ్‌గోపాల్ పేట్‌లోని బస్తీలు, చిల్కలగూడ, వారాసిగూడ, మెట్టుగూడ, ఈస్ట్ మారేడ్‌పల్లి అంబేద్కర్ నగర్, మియాపూర్ దీప్తిశ్రీ నగర్‌లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. ఒలిఫెంట రైల్వే వంతెన కింద భారీ వరద నీరు చేరడంతో సికింద్రాబాద్-తార్నాక, ముషీరాబాద్ వైపు వెళ్లే రహదారులను పోలీసులు నిలిపివేశారు.

**యూసఫ్‌గూడలో..**

ముషీరాబాద్‌లో అత్యధికంగా 18.43 సెం.మీ వర్షపాతం నమోదైంది. సికింద్రాబాద్‌లో 13 సెం.మీ, శేరిలింగంపల్లిలో 12.6 సెం.మీ, చందానగర్‌లో 11.2 సెం.మీ, లింగంపల్లిలో 10.7 సెం.మీ, జూబ్లీహిల్స్‌లో 8.9 సెం.మీ, బేగంపేటలో 8.7 సెం.మీ, ఖైరతాబాద్‌లో 8.5 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

**మెట్టుగూడలో..**

నగరంలో భారీ వర్షాల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అన్ని విభాగాలు సమన్వయంతో ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. నీళ్లు నిలిచిన, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిన చోట్ల పోలీస్, ట్రాఫిక్, హైడ్రా విభాగాలు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. లోతట్టు ప్రాంతాలు, నాలాలున్న చోట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తమైన హైడ్రా, డీఆర్‌ఎఫ్‌లు స్థానికులకు సహాయం చేయడానికి హెల్ప్ లైన్ నంబర్లను ఏర్పాటు చేశాయి. సహాయం కోసం 040 29560521, 9000113667, 9154170992 ఈ నెంబర్లకు ఫోన్ చేయాలని అధికారులు సూచించారు.

ముషీరాబాద్ ప్రాంతంలోని బాపూజీనగర్, వినోబానగర్‌లో వరద ఉద్ధృతంగా ప్రవహిస్తుంది. భోలక్‌పూర్ పద్మశాలి కాలనీ నుంచి గాంధీనగర్ వెళ్లే మార్గంలో రోడ్డు పూర్తిగా వరద నీటితో మునిగిపోయింది. గాంధీనగర్ రోడ్ నం.7లో వరద నీటిలో పలు ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. సికింద్రాబాద్ మనోహర్ థియేటర్ వద్ద రహదారిపై వర్షపు నీరు భారీగా ప్రవహిస్తోంది. కార్వాన్‌లో భారీ వర్షం పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట్‌లోని గాయత్రి నగర్‌లో ఇళ్లలోకి వరద నీరు చేరింది. దీంతో తమను కాపాడాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

**కుషాయిగూడ ప్రాంతంలో**

నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి మాసబ్‌ట్యాంక్ ప్రాంతంలో పర్యటించారు. వర్షాలు, స్థానిక సమస్యలపై అధికారులకు సూచనలు చేశారు. జీహెచ్ఎంసీ, హైడ్రా, వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లను అప్రమత్తం చేశారు. నిలిచిన నీటిని తొలగించడం, రోడ్లు శుభ్రం చేయడం వంటి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. భారీ వర్షం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న మేయర్ విజయలక్ష్మి కోరారు. రాజ్‌భవన్ సమీపంలో నాలాల్లో పెద్ద డబ్బాలు అడ్డం ఉండి భారీగా నీరు నిలిచిందని మేయర్ పేర్కొన్నారు. నాలాల్లో వ్యర్థాలు వేయొద్దని, డబ్బాలు, పరుపులు, సోఫాల వంటివి వేయరాదని సూచించారు.

# భాష, జ్ఞానం, నైపుణ్యాల కలబోతగా విద్య

- మొదటి పేజి తరువాయి

ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక, నైపుణ్య విద్యలపై సబ్ కమిటీలుగా ఏర్పడి ఉత్తమ డాక్యుమెంట్‌ను రూపొందించాలి. సిలబస్, వనరుల సమీకరణ, విధానం అమలుపై స్పష్టత అవసరం. రాష్ట్ర విద్యా వ్యవస్థకు 2047 వరకు దిశానిర్దేశం చేసేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలి. డిసెంబరు 9న ఆవిష్కరించనున్న తెలంగాణ దార్శనికత పత్రం-2047లో దీనికి ఒక అధ్యాయం కేటాయిస్తాం.

విద్యా కార్పొరేషన్ ఏర్పాటు చేసి మౌలిక వసతుల మెరుగునకు నిధులను కేటాయించాలని నిర్ణయించాం. విద్యాభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి తొలగించాలని కేంద్రాన్ని కోరాం.

సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, విద్యా విధానం కమిటీ ఛైర్మన్ కె.కేశవరావు, కమిటీ సభ్యుడు బాలకిష్టారెడ్డి, ఐఐటీ-హెచ్ సంచాలకుడు ఆచార్య బీఎస్ మూర్తి, ఎమ్మెల్సీలు కోదండరాం, ఏవీఎన్ రెడ్డి, మల్క కొమరయ్య, పింగిలి శ్రీపాల్‌రెడ్డి, విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, ఐఏఎస్ అధికారులు జయేష్‌రంజన్, శ్రీదేవసేన, కృష్ణ ఆదిత్య, నవీన్ నికోలస్, విశ్రాంత ఐఏఎస్ అధికారులు మినీ మాథ్యూ, రంజీవ్ ఆచార్య, విద్యావేత్తలు మోహన్ గురుస్వామి, ఆచార్య సుబ్బారావు, అక్షరవనం మాధవరెడ్డి, శాంతాసిన్హా, వీసీలు టీకేకే రెడ్డి, జీఎన్ శ్రీనివాస్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌ను హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్తాం: సీఎం

- మొదటి పేజి తరువాయి

"ప్రభుత్వం నుంచి సినిమా కార్మికులకు ఏంకావాలో చెప్పండి. స్కిల్స్ వర్సిటీలో సినీ కార్మికులకు శిక్షణ ఇస్తాం. చిన్న సినిమా నిర్మాతలకు సహకారం అందించాలి. సమ్మెలకు పోతే రెండువైపులా నష్టం జరుగుతుంది. సినిమా కార్మికుల తరఫున నిర్మాతలతో ప్రభుత్వం చర్చలు జరుపుతుంది. కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ అందజేసే ప్రయత్నం చేస్తాం" అని సీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమాఖ్య ప్రతినిధులు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో వేం నరేందర్‌రెడ్డి, దిల్ రాజు, అనిల్‌కుమార్ వల్లభనేని, అమ్మిరాజు కానుమిల్లి, వివిధ సినీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కారును ఢీ కొట్టిన టిప్పర్.. నెల్లూరు జిల్లాలో ఏడుగురు దుర్మరణం

-మొదటిపేజీ తరువాయి

కారు నెల్లూరు నుంచి కడప వైపు వెళుతుండగా, టిప్పర్ రాంగ్ రూట్ లో వేగంగా రావటం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు.కారును ఢీకొట్టిన అనంతరం టిప్పర్ కొంత దూరం వరకు కారును ఈడ్చుకెళ్లిందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఓ చిన్నారితో పాటు ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారని విచారం వ్యక్తం చేశారు. టిప్పర్ కింద చిక్కుకోవడంతో కారులోని ప్రయాణికుల శరీరాలు నుజ్జునుజ్జయ్యాయని పోలీసులు తెలిపారు. స్థానికుల సమాచారంతో వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. కాగా, ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

**నెల్లూరు జిల్లా రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి**

నెల్లూరు జిల్లాలో పెను విషాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన ఓ టిప్పర్ లారీ అదుపుతప్పి కారును ఢీకొట్టడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై జరిగిన ఈ దుర్ఘటనలో ఓ చిన్నారి కూడా మృత్యువాత పడటం అందరినీ కలచివేస్తోంది. ఈ ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళ్తే, సంగం మండలం పెరమన సమీపంలోని జాతీయ రహదారిపై బుధవారం ఈ దుర్ఘటన జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న కారును ఎదురుగా వస్తున్న టిప్పర్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జు అయింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు మృతి చెందినట్లు సమాచారం. మృతుల్లో ఓ చిన్నారి కూడా ఉండటంతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఈ ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. నెల్లూరు జిల్లాలో జరిగిన ఈ దుర్ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ మేరకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# జనంలోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసు

ప్రజల్లోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసని, సరైన సమయంలో ఆయన ప్రజల్లోకి వస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో గ్రూప్ 1 అభ్యర్థులు సమావేశం కూడా పెట్టుకోలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై కోపంతో సిరిసిల్ల నేతన్నల పొట్ట కొట్టారని, చేనేత పరిశ్రమను అతలాకుతలం చేశారని ఆయన ఆరోపించారు.పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా ఉందని కేటీఆర్ అభివర్ణించారు. పాలన అద్భుతంగా ఉందనుకుంటే వెంటనే ఉపఎన్నికలు పెట్టాలని, అప్పుడు ఎవరేమిటో తేలిపోతుందని సవాల్ విసిరారు. ఉద్యోగాల కోసం డబ్బులు అడిగారని అభ్యర్థులే చెబుతున్నారని అన్నారు. సమాధానం చెప్పాల్సింది పోయి తమపైకి ఉసిగొల్పితే ఎలాగని ప్రశ్నించారు. మంత్రులకు తెలియకుండానే ముఖ్యమంత్రి కాళేశ్వరం కేసును సీబీఐకి ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు.

దీనిని బట్టి కాంగ్రెస్, బీజేపీ మధ్య ఎంత మంచి అవగాహన ఉందో తెలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో బంధుప్రీతి లేదని అంటున్నారని, అలాంటప్పుడు సుజన్ రెడ్డి, అమిత్ రెడ్డికి వందల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కోర్టు తీర్పు వచ్చేదాకా అజారుద్దీన్ ఎమ్మెల్సీ కాలేరని అన్నారు. అజారుద్దీన్ క్రికెట్‌లో బాగా కట్‌లు కొట్టేవారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆయనకే పెద్ద కట్ కొట్టిందని వ్యాఖ్యానించారు. ఆయన ఇప్పుడు త్రిశంకు స్వర్గంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం ఏడు సర్వేలు చేయించామని, ఆ సర్వేలన్నింటిలోనూ బీఆర్ఎస్ గెలుస్తుందని తేలిందని కేటీఆర్ వెల్లడించారు.

కాంగ్రెస్ చేపట్టిన మూడు సర్వేల్లోనూ తామే గెలుస్తామని వచ్చిందని ఆయన అన్నారు. ఆర్ఆర్ఆర్ విషయంలో భారీ కుంభకోణం జరుగుతోందని, ముఖ్యమంత్రి బంధువుల కోసం దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారుస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కుంభకోణంపై త్వరలో అన్ని వివరాలు బయటపెడతామని ఆయన తెలిపారు.

# లీకేజ్ లతో మద్యం ఆదాయానికి గండి ? వైసీపీ ఆరోపణలు..!

మొదటి పేజీ తరువాయి

వైసీపీ ఆరోపణలు గుప్పించింది. కాబట్టి ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లో ఎక్సైజ్ ఆదాయాల పెరుగుదల మునుపటి ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లో ఎక్సైజ్ ఆదాయాల కంటే గణనీయంగా ఎక్కువగా ఉంటుందని భావించినట్లు వైసీపీ తెలిపింది. కానీ 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లో రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయాలు రూ. 6,782.21 కోట్లుగా ఉన్నాయని, ఈ ఆర్థిక సంవత్సరం 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లో అదే రూ.6,992.77 కోట్లుగా ఉందని కాగ్ గణాంకాలను విడుదల చేసిందని తెలిపింది. దీన్ని బట్టి చూస్తే ఎక్సైజ్ ఆదాయాల వృద్ధి కేవలం 3.10% మాత్రమేనని తెలిపింది. అన్ని విధాన మార్పులు చేయకపోయినా, సాధారణ సమయంలో దాదాపు 10% వరకు ఎక్కువ ఆదాయ వృద్ధి సాధించవచ్చని, కానీ భారీ అవినీతి కారణంగా రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లడం వల్ల ఆదాయాల లీకేజీ జరిగినట్లు స్పష్టంగా తెలుస్తోందని వైసీపీ ట్వీట్ చేసింది.

## అందరికీ కృతజ్ఞతలు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా దేశ విదేశాల నుంచి ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా పలువురు ప్రపంచ నేతలు మోదీకి శుభాకాంక్షలు తెలిపారు.దేశీయంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు, సినీ ప్రముఖులు, ముఖ్యమంత్రులు, వ్యాపారవేత్తలు మోదీకి సామాజిక మాధ్యమాల వేదికగా శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహించారు. పలు రాష్ట్రాల్లో మోదీ జన్మదినం సందర్భంగా ప్రజాప్రయోజన కార్యక్రమాలు, పథకాల ప్రారంభోత్సవాలు కూడా నిర్వహించారు.

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

- మొదటి పేజి తరువాయి

పార్టీ కార్యకలాపాలను ముందుకు నడిపించేందుకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మాదం రజినీ కుమార్ యాదవ్, సూదగాని హరిశంకర్ గౌడ్‌లను నియమించారు. అలాగే, పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం కల్పించారు. వట్టే జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, పల్లెబోయిన అశోక్ యాదవ్, జ్యోతి పండల్‌లను ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తున్నట్టు మల్లన్న వెల్లడించారు. త్వరలోనే పార్టీలో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. మిగిలిన విభాగాలకు సంబంధించిన కార్యవర్గాలను కూడా త్వరలోనే ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# తెలంగాణ సాయుధ పోరాటం చాలా గొప్పది

:ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే తెలంగాణ సాయుధ పోరాటం ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం సభలో ప్రసంగిస్తూ తెలంగాణ ఉద్యమ చరిత్ర, మహిళల పాత్ర, అభివృద్ధి లక్ష్యాలపై మాట్లాడారు.

**మహిళల పాత్ర అపూర్వం - కోటి మందిని కోటీశ్వరులు చేస్తాం**

తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర మరువలేనిదని గుర్తుచేస్తూ, "మహిళల అభివృద్ధికి మేం అండగా నిలుస్తాం. కోటి మందిని కోటీశ్వరులుగా చేయడం మా లక్ష్యం" అని సీఎం రేవంత్ తెలిపారు. తెలంగాణను స్వేచ్ఛ, సమానత్వంలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు.

**విద్య, క్రీడలకు ప్రాధాన్యం %-% యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి నిధులపై ఫోకస్**

విద్య మాత్రమే భవిష్యత్తుకు దారి చూపే మార్గమని, అందుకే ప్రపంచ స్థాయి విద్యా అవకాశాల కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెడుతోందన్నారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి అయ్యే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం నుంచి మినహాయించాలని కేంద్రాన్ని కోరారు. క్రీడల అభివృద్ధికీ అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలిపారు.

**రైతులకు న్యాయం - బీసీలకు 42శాతం రిజర్వేషన్**

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, 48 గంటల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమవుతున్నాయని సీఎం తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, ఇప్పుడు కేంద్రంపై ఒత్తిడి చేస్తున్నామని వెల్లడించారు. కృష్ణా, గోదావరి నదుల జలాల్లో తెలంగాణ వాటాకు సంబంధించి రాజీపడేది లేదని స్పష్టం చేసిన సీఎం, "మన వాటా కోసం న్యాయపోరాటం కొనసాగుతోంది. ఇది తెలంగాణ ప్రజల హక్కు" అని అన్నారు.

హైదరాబాద్ అభివృద్ధిపై విశేష దృష్టి - మూసీ ప్రక్షాళనకు డిసెంబరులో శ్రీకారం హైదరాబాద్‌ను గేట్ ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు.

మూసీ నదిని ప్రక్షాళన చేసి, పరివాహక ప్రజలకు మెరుగైన జీవితం కల్పించనున్నామని, ప్రపంచ స్థాయి నిర్మాణాలతో మూసీని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళికను వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు డిసెంబర్‌లో శ్రీకారం చుడతామన్నారు. 30 వేల ఎకరాల్లో "ఫ్యూచర్ సిటీ" నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అయితే కొందరు దీనికి అడ్డంకులు సృష్టిస్తున్నారని, ప్రజలే వారికి బుద్ధి చెప్పాలని రేవంత్ కోరారు.

## అభివృద్ధికి మారుపేరు భట్టి విక్రమార్క పై లింగాల కమల్ రాజు చేసిన వాఖ్యలను ఖండించిన చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరావు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి . జి పిచ్చయ్య :**ఫార్మ్ హౌస్ రాజకీయాల చేసే కెసిఆర్ నాయకత్వంలో ఉండి, మూడు సార్లు పార్టీలు మారి తమ స్వార్థ ప్రయోజనాల కోసం తిరిగిన వారు, నాలుగు సార్లు భట్టి విక్రమార్క పై ఓటమి చెందిన వారు, నేడు మధిర నియోజకవర్గ అభివృద్ధిని చూస్తూ తట్టుకోలేక భట్టి విక్రమార్క పై విమర్శలు చేయడం చాలా హాస్యాస్పదం. ప్రజలు ఇలాంటి వారి మాటలను పరిగణలోకి తీసుకోరు, ఎందుకంటే సమాజంలో కి విశ్వసనీయతే లేదు.

చింతకాని మండల అభివృద్ధి అంటే భట్టి విక్రమార్క దూరదృష్టి ఫలితం. 100 కోట్లకు పైగా నిధులు కేటాయించి 100 కిలోమీటర్ల పైగా డొంక రోడ్లను బీటీ రోడ్లుగా మార్చారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా 70 కోట్లకు పైగా నిధులు కేటాయించి 50 కిలోమీటర్ల పైగా రోడ్లను ఆధునికంగా తీర్చిదిద్దారు. రైతుల అవసరాలను గుర్తించి నూతన వ్యవసాయ మార్కెట్‌ను తీసుకువచ్చి, చింతకాని, ముదిగొండ రైతాంగానికి శాశ్వత వెన్నుదన్నుగా నిలిచారు.

ఇదే సమయంలో, గత బిఆర్ఎస్ పాలనలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న లింగాల కమల్ రాజు ఖమ్మం–బోనకల్ రోడ్డుకైనా మరమ్మత్తులు చేయలేకపోయారు, ప్రజా ప్రభుత్వం అధికారం చెప్పటినా రెండు నెలలోనే యుద్ధ ప్రతిపాదికన మర్మతులు చెప్పటారు.

4 సార్లు ప్రజలు తిరస్కరించిన నాయకుడు, అభివృద్ధి కి మారుపేరుగా నిలిచిన భట్టి విక్రమార్క ని విమర్శించడం విడ్డూరం కాకపోతే మరేమిటి?

భట్టి విక్రమార్క చేస్తున్న అభివృద్ధిని చూసి కమల్ రాజు అనుచరులు బిఆర్ఎస్ పార్టీ నీ వదిలి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం తట్టుకోలేక మతి భ్రమించి మాట్లాడుతున్న కమల్ రాజు

ఎవరు పనులు చేసి చూపుతారో, ఎవరు మాటలకే పరిమితం అవుతారో ప్రజలు గమనిస్తూనే ఉంటారు.

చింతకాని మండలం అభివృద్ధి భట్టి విక్రమార్క కృషికి సాక్ష్యం. అని తెలుపుతూ చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరావు, భట్టి విక్రమార్క పై లింగాల కమల్ రాజు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

## చేగుంట పిఏసిఎస్ చైర్మన్ ను, సన్మానించిన తాసిల్దార్ శ్రీకాంత్



**సెప్టెంబర్ 17 (సీ కే న్యూస్) చేగుంట**:రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా చేగుంట పట్టణ కేంద్రానికి చెందిన చేగుంట పిఏసిఎస్ చైర్మన్ గా ఎన్నికైన అయిత రఘురాములు ను, బుధవారం నాడు తెలంగాణ ప్రజాపాలనలలో భాగంగా చేగుంట మండల్ ఎమ్మార్వో శ్రీకాంత్, వారిని శాలువతో సత్కరించి వారికి శు భాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సంతోష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, నాగరాజు, వ్యవసాయ అధికారులు ప్రసాద్, మాధవి, రైతు సమితి ప్రతినిధులు దివాకర్, పుర్ర ఆగం,ఎర్ర యాదగిరి, దేవేందర్, జెల్ సింగ్, వివిధ సంఘాల నాయకులు, రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు,





**సెప్టెంబర్ 17 (సి కె న్యూస్) నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**నారాయణఖేడ్లోని మూడు గుంటల నుంచి సిర్గాపూర్ వయా చాప్ట వరకు రోడ్డు మంజూరు కావడం సుభశుచుకం అని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ.. మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. బండి సంజయ్ సహకారంతో, కేంద్ర రోడ్ల ఇన్చార్జి మంత్రి నితిన్ గడ్కరీ కృషి అభినందనీయం అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో ప్రచారానికి వచ్చినప్పుడు బిజెపి అగ్ర నేతలు హామీ ఇచ్చారని ఇప్పుడు అమలు చేశారని అన్నారు. రోడ్ల విషయంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు బిజెపి ప్రత్యేక నిఘా పెట్టిందని అన్నారు. స్థానికంగా బిజెపి పెద్దలు జాతీయ నాయకులతో మాట్లాడడం వల్లనే ఈ రోడ్డు శాంక్షన్ అయిందని అన్నారు. ప్రజలు ఆశీర్వదించే పనులు బీజేపీ చేస్తున్నదని పేర్కొన్నారు

# కార్యకర్త ఇంట్లో కాఫీ తాగిన ఉప ముఖ్యమంత్రి

### సంక్షేమ పథకాలపై ఆరా తీసిన ఉపముఖ్యమంత్రి




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య** చింతకాని మండలం నాగిలికొండ గ్రామంలో గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు ఇంట్లో కాఫీ తాగిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క.

ఈ సందర్భంగా కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు.

సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై గ్రామస్తులందరూ హర్షం వ్యక్తం చేశారు.

అదేవిధంగా ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అద్భుతంగా జరుగుతున్నాయని చెప్పారు.

మహిళలకు ఉచిత బస్సు, సిలిండర్ 500 రూపాయలకే గ్యాస్ సబ్సిడీ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా మహిళా డైరీ వంటివి నిరుపేదలకు ఒక వరంగా నిలిచాయని ప్రజలందరూ ముకుమ్మడిగా చెప్పారు.

సంక్షేమ ఫలాలు చిట్టచివరి వ్యక్తి వరకు అందించడమే ప్రజా ప్రభుత్వం ముఖ్య లక్ష్యం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సకల జనుల శ్రేయస్సు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా మరొక్కసారి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన దినోత్సవం వడియారం లో



**సెప్టెంబర్ 17 (సీ కే న్యూస్) చేగుంట/**

చేగుంట మండల్ వడియారం గ్రామంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వడియారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు కష్టపడి ప్రాణాలు త్యాగాలు చేసి ఝాన్సీ లక్ష్మీబాయి సిపాయిల తిరుగుబాటులో మొదలై 1947 ఆగస్టు 15 వరకు ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేసి దేశానికి స్వాతంత్రం వచ్చారు తెచ్చారు. అప్పటి జనాభా 35 కోట్ల మంది మన భారతదేశంలో ఉన్నారు దేశాన్ని హిందుస్థాన్ గా పిలిచేది, పండిత్ జవహర్లాల్ నెహ్రూ ప్రధానమంత్రి సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతి ఉప ప్రధానమంత్రి హోమ్ మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఆర్డర్ ఇచ్చినారు. ఈ హైదరాబాద్ ను మన భారతదేశంలో కలుపుకోమని అప్పుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ సుమారు 25 వేల మిలిటరీ బలగాలతో వచ్చి హైదరాబాద్ చుట్టూ నిజాం నవాబ్ ను సర్దెడ్ చేసి ఆయనను పెరేడ్ గ్రౌండ్ కి పిలిచి ఆల్ ఇండియా రేడియోలో మాట్లాడి ఒప్పించినారు. 17 సెప్టెంబర్ 1948లో సర్దార్ వల్లభాయ్ పటేల్ మన తెలంగాణను నవాబుల నుండి బ్రిటీష్ పాలన విముక్తి కలిగించినారు నీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వడియారం గ్రామపంచాయతీ సెక్రెటరీ విజయపాల్ రెడ్డి, గీత కార్మికుడు అంకన్న వెంకట గౌడ్, నదీమ్ హలీ, బిస్కీ రామచంద్రం బండారి రాజు బాల్ రామా గౌడ్ సంపత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం.



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య :** మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం జరిగింది. జాతీయ జెండాను గ్రామ స్పెషల్ ఆఫీసర్ విజయరాజు ఎగరవేసినారు.

కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బుద్దే చిరంజీవి,గ్రామ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, మండల సిపిఎం నాయకులు ఆలస్యం రవి, కాంగ్రెస్ నాయకులు ఎల్లంపల్లి సతీష్,ఎల్లంపల్లి అప్పారావు, బైరు వెంకటేశ్వర్లు,పడిశాల ప్రసాదు,ఆలస్యం రమేష్ , గ్రామపెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది దేశబోయిన కొండలు, కంభంపద్మ,భహాటం ఫణి రాజు, కందిమళ్ళ బుచ్చి బాబు, మందరాజ్కుమార్,%హాని% భాషా సాహెబ్,పడిశాల గోపయ్య,తురక వెంకటేశ్వర్లు,పడిశాల యశోద, ఓర్సు పుష్ప,ఐకెపి విఓఏ లు గురిజాల విక్టోరియా,హెప్సిబా, మంద శిరీష తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని, మండల కాంగ్రెస్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ చేయబడింది మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి గారు జెండా ఆవిష్కరించారు...

ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, తాజా మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, తాజా మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, తాజా మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడిగే నరసింహ, %రూాజూ% డైరెక్టర్లు నోముల వెంకట్ రెడ్డి, ఎగ్గిరీ యాదగిరి, బీసీ సెల్ అధ్యక్షుడు కట్టేకోల హనుమంతు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ యూసుఫ్ నాయకులు తండ శ్రీశైలం,నాగం లక్ష్మారెడ్డి, పరకాల అంజయ్య, ఎద్దు వెంకన్న, బొంత అంజయ్య, దొంతరబోయిన భాస్కర్, కోరే మల్లేష్, ఉగ్గె నరేష్, కానుకుంట్ల యాదగిరి, ఎలగందుల శ్రీనివాస్, పంజాల సత్తయ్య, పరకాల భాస్కర్, వస్తుప్పల ఎల్లయ్య, ఎడ్ల మోహన్ రెడ్డి, రాగటి యాదగిరి, ఎండీ మజీద్, డబ్బేటి రాములు, డబ్బేటి లక్ష్మణ్, తొండల అనిల్, కొంగరి విద్యాసాగ

## కీర్తిశేషులు గూడూరు మోహన్ రెడ్డి కంస్య విగ్రహావిష్కరణ.

### ఇనాగ్రేషన్ చేసిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 17.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం బ్రిడ్జి దగ్గర శ్రీ వెంకటేశ్వర ఎత్తిపోతల పథకం ఎదుల గూడెం ముఖ్య సలహాదారులు మరియు ఎస్సీఈ కామన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ రిటైర్మెంట్ కీర్తిశేషులు గూడూరు మోహన్ రెడ్డి గారి సమస్య విగ్రహావిష్కరణ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆవిష్కరణ చేసినారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడి ప్రాంతం రైతుల శ్రేయస్సు ఆలోచన చేసి ఇరిగేషన్ డిపార్ట్మెంటులో ఉండి రైతాంగం కోసం అనేక సేవా కార్యక్రమాలు చేసిన గూడూరు మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

మోహన్ రెడ్డి ఆశయ సాధనాలు వారి కుటుంబ సభ్యులు చెడి ప్రాంతం రైతులు ఆచరించాలని లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు విషయంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడినారు. ఎమ్మెల్యేకు కాలువ మరమ్మతు కోసం పరిసర రైతులు 5 లక్షల రూపాయలు నిధులు ఇవ్వాలని అడిగినారు ఎమ్మెల్యే గారు చేపిస్తానని మాట ఇచ్చినారు.

ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మండల నాయకులు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మార్కెట్ చైర్మన్ బీమా నాయక్ పాశం సత్తిరెడ్డి కనుక కిష్టయ్య కాసుల వెంకన్న మాజీ ఎంపీపీ సత్యనారాయణ మాజీ మార్కెట్ చైర్మన్ కందాల రామకృష్ణారెడ్డి బద్దం సంజీవరెడ్డి చెరుకు శివయ్య గౌడ్ ఈ తాప రాములు జక్క జంగారెడ్డి మామిడి సత్తిరెడ్డి పసల విజయ్ బోళ్ల శ్రీనివాస్ గుండు దానయ్య ఇరిగేషన్ డిపార్టుమెంటు ఉద్యోగస్తులు రైతులు పాల్గొన్నారు.

## కె హెచ్ ఆర్ ఫౌండేషన్ తరపున మృతుడు గట్టు నరసింహ కుటుంబానికి ఆర్థిక సాయం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** మండలం ఆత్మకూర్ (ఎం) ఆత్మకూర్ పట్టణ కేంద్రంలో ఇంద్రానగర్ కు చెందిన గట్టు నరసింహ అనారోగ్యంతో మరణించడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ %దీ=ూ% పార్టీ రాష్ట్ర నాయకుడు %ఖఎ=% ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి గారి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ?5000 రూపాయలు ఆర్థిక సాయం వారి కుటుంబానికి అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో %దీ=ూ% జిల్లా నాయకుల్లు యాస ఇంద్రారెడ్డి కోర బిక్షపతి గ్రామ శాఖ అధ్యక్షుడు కోర వెంకన్న సోలిపురం శ్రీనివాస్ రెడ్డి గట్టు శంకర్ కూరెళ్ళ వినయ్ లోడి ప్రదీప్ గట్టు శీను గట్టు దశరథ గట్టు శేఖర్ గట్టు రాములు యాదయ్య గట్టు ఎల్లయ్య గట్టు జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారులి

# స్థంభాద్రి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని.



- పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా.
- సందడి చేయనున్న ఇండోనేషియా జలకన్యలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ లక్ష్మీదేవిపల్లి ప్రతినిధి,( సాయి కౌశిక్), సెప్టెంబర్ 17,**లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో స్థంభాద్రి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ సందడి మొదలైంది. అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యే ఎగ్జిబిషన్ ను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తూము చౌదరి, పూనెం శ్రీను, మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి, గౌస్ పాషా, తదితరులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆహ్లాదం తో కూడిన ఆనందానికి ఎగ్జిబిషన్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. నిత్యం పనులతో సతమతమవుతున్న వారికి కొంతసేపు ఆనందం, ఆహ్లాదం పొందాలంటే ఏమిలేవన్నారు. ఇటువంటి పరిస్థితులలో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసి అందరిని ఆనందడోలికల్లో ముంచెత్తేందు కు నడుంబిగించారన్నారు. కావలి ప్రజలు తమ పిల్లా పావలతో తరలివచ్చి ఎగ్జిబిషన్ ను తిలకించి కొంతసేపు అయినా ఆహ్లాదంతో కూడిన ఆనందాన్ని పొందాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అప్పిరెడ్డి, బాలశౌరి మాట్లాడుతు ప్రధాన నగరాల నుంచి వైవిధ్య రకాల వస్తువులు ఈ ఎగ్జిబిషన్లో కొలువు దీరా యని, దాదాపు 70 కి పైగా స్టాళ్లను ఏర్పాటు చేసి సూది నుంచి అత్యాధునిక వస్తువుల వరకు ఎగ్జిబిషన్ ని అందుబాటులో ఉంచారని తెలిపారు. ఈ వస్తువులను కొనడానికే కాదు చూడటానికి కూడా అధిక సంఖ్యలో జనం వస్తుంటారని ప్రజలు చూసేందుకు వీలుగా అన్ని రోజుల్లోనూ సాయంత్రం 5 గంటల నుంచి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ ను 50 రోజులపాటు కొనసాగిస్తున్నట్టు వారు తెలిపారు. వివిధ రకాల వస్తువులతో పాటు నోరూరించే ఆహార పదార్థాలతో పాటు ప్రత్యేక ఆకర్షణగా కాశ్మీర్ సెట్టింగ్స్ తో పాటుగా ఇండోనేషియా దేశమునుండి వచ్చిన జలకన్యలు మరో ప్రత్యేకత అన్నారు. కుటుంబంతో పాటు వచ్చిన వారు ఓ మూడు, నాలుగు గంటలు బాగా ఎంజాయ్ చేసేయొచ్చని, సరికొత్త ప్రోడక్టుల గురించి తెలుసుకొని, నచ్చినవి కొని, ఇష్టంగా తిని.. చివరకు పిల్లలతో కలిసి జైయింట్ వీల్ లాంటి సరదాలు తీర్చుకొని ఆనందంగా ఇంటికి తిరిగి రావచ్చన్నారు. ఈ ఎగ్జిబిషన్లో పిల్లలకు కావాల్సిన ఎంజాయ్మెంట్ ఓరేంజ్ ఓ రేంజ్లో ఉంటుంది. రకరకాల జాయింట్ వీళ్లలో తిరిగి, జారుడు బల్లలపై ఆడుకొని సరదా తీర్చుకుంటారు. యువతీ యువకులు, పిల్లలు, పెద్దలు కూడా వీటిపై ఆసక్తి చూపిస్తూ ఎంజాయ్ చేసే అవకాశం విశేషం. దసరా సెలవులు ఎంజాయ్ చేసేందుకు విద్యార్థులతో పాటుగా చుట్టు పక్కల వారంతా కూడా ఈ ఎగ్జిబిషన్ చూడటానికి వచ్చిన సందర్శకులను ఆహ్లాదపరిచేలా ఉండబోతుంది . కాశ్మీర్ ను తలపించేల కొత్తగూడెంలో ఎగ్జిబిషన్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వినోద్, అన్వర్, షఫీ, కాంగ్రెస్ నాయకులు అఫ్సర్ ఖాన్, అయూబ్ ఖాన్, అసిఫ్, సిపిఐ నాయకులు అస్మత్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# స్వస్థ్ నారీ' మెగా వైద్య శిబిరం ప్రారంభం..

- మూకమామిడి ఏకలవ్య పాఠశాల దేశంలో ఆదర్శ పాఠశాలగా నిలవాలి.
- విద్య, సౌకర్యాల సమగ్రతతో మూకమామిడి ఏకలవ్య పాఠశాల దేశానికి మోడల్ పాఠశాలగా"
- గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో 8 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన.
- రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 17,**ములకలపల్లి మండలం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "స్వస్థ్ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్" లో భాగంగా ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆరోగ్య కేంద్రంలోని రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన మహిళలతో కోయ భాషలో మాట్లాడుతూ, ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను వినియోగించుకొని మహిళలు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలకు విద్య అత్యంత ముఖ్యమని, ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని వాటిని వినియోగించుకొని అభివృద్ధి సాధించాలన్నారు.

తరువాత మంత్రి ములకలపల్లి మండలం మోకమామిడి ఏకలవ్య పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఘన స్వాగతం పలికిన ఈ సందర్భంగా మంత్రి తరగతి గదులు, సంగీత గది పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. రాష్ట్రవ్యాప్తంగా 23 ఏకలవ్య పాఠశాలలు ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజన విద్యాభివృద్ధి కోసం 8 పాఠశాలలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. విద్యార్థులకు హెల్త్ కార్డులు అందజేసి ఆరోగ్య వివరాలు నమోదు చేసే విధానాన్ని అమలు చేయడం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచనలో భాగమని పేర్కొన్నారు.

విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి రహదారులు కీలకమని, జిల్లాలో రహదారి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. మూకమామిడి ప్రాజెక్టు సమయంలో పది ఎకరాలు కేటాయించడం ద్వారా ఈ పాఠశాల ఏర్పాటు సాధ్యమైందని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, క్రీడా సామాగ్రి అందించి వారిని అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

జిల్లా ఖ్యాతి పెంచే విధంగా దేశంలోనే మొట్టమొదటి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపించామని, దీని ద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఏకలవ్యుడి ఏకాగ్రత, పట్టుదలను ఆదర్శంగా తీసుకుని ఈ పాఠశాల దేశానికి మోడల్గా నిలవాలని పిలుపునిచ్చారు.

అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ , "నేను సైతం చేయుట" కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు రూ.1.75 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, వాటిలో పాఠశాల భవనాలు, వసతి గృహాలు, ఆవరణ గోడలు, తాగునీటి సదుపాయాలు, రహదారుల మెరుగుదల వంటి పనులు ఉన్నాయని వివరించారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకోసం తరగతి గదులు, లైబ్రరీలు, కంప్యూటర్ ల్యాబ్లు, క్రీడా సామాగ్రి వంటి సౌకర్యాలను విస్తృతంగా కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో మాత్రమే కాకుండా క్రీడలు, సాంకేతిక రంగాల్లోనూ రాణించాలని సూచించారు. గిరిజన విద్యార్థుల అభివృద్ధి, సాధికారత ద్వారా గ్రామాలు, జిల్లా, రాష్ట్రం మొత్తానికి మేలుకలుగుతుందని, ఆ దిశగా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కలిసి ప్రతి చర్యను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, పూర్వంలో విద్యార్థులకు సదుపాయాలు లేకపోయినా ఇప్పుడు ప్రభుత్వం విద్య ప్రమాణాలను పెంచే విధంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ , విద్యార్థులు తల్లిదండ్రుల త్యాగాలను దృష్టిలో ఉంచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థానాలను సాధించాలని సూచించారు. మన జిల్లా భూగర్భ సంపదల కోసం ప్రసిద్ధి చెందిందని, జియోలాజికల్ మ్యూజియం ద్వారా భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదిగి జిల్లా ఖ్యాతి పెంచాలని పిలుపునిచ్చారు. అలాగే, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలని, క్రీడలు, సాంకేతిక రంగాల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. పాఠశాలలు కేవలం చదువుకే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల విద్యార్థులు పట్టుదలతో ముందుకు వస్తే రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

అనంతరం మంత్రి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

తదుపరి దమ్మపేట మండలం గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో రూ.8.60 కోట్ల వ్యయంతో వసతి గృహాలు, తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణాలకు శంకుస్థాపన చేసి, కొత్తగా నిర్మించిన బాలుర వసతి గృహాన్ని ప్రారంభించారు. అద్వంత ఎంటర్ప్రైజెస్ సహకారంతో రూ.46 లక్షలతో నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్ను ప్రారంభించారు. విద్యార్థులకు ఆట మైదానం, క్రీడా సామాగ్రి త్వరగా అందించాలని, నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కళా ఉత్సవ్ విజేతలు జాతీయస్థాయిలో రాణించాలి.

**జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 17,**జిల్లా స్థాయిలో విజేతలై రాష్ట్రస్థాయికి ఎన్నిక కాబడిన కళా ఉత్సవ విజేతలు మంచి సామర్థ్యాన్ని ప్రదర్శించి జాతీయస్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాస్థాయి కళా ఉత్సవం ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కళలు పిల్లలలో మానసిక ఆనందాన్ని నింపడమే కాక అనేక రకాలైన నైపుణ్యాలను పెంపొందిస్తాయని, మన సంస్కృతి సాంప్రదాయాలకు వారదులుగా నిలబడతారని తెలిపారు. రెండవ రోజు విజేతలకు బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి బి నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లా స్థాయి కళా ఉత్సవ్ విజేతలకు శుభాభినందనలు తెలియజేస్తూ, విజయవంతం అవ్వడానికి కృషిచేసిన అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు నాగరాజ శేఖర్, సతీష్ కుమార్, సైదులు పాల్గొన్నారు.

**రెండవ రోజు విజేతలు:**

విజువల్ ఆర్ట్స్ త్రీడి:
ప్రథమ: బి. సుగంధిని, నవభారత్ పబ్లిక్ స్కూల్
ద్వితీయ: బి.%అ%హర్షిత, బిపిఎల్ స్కూల్ సారపాక

విజువల్ ఆర్ట్స్ గ్రూప్
ప్రథమ: కేజీబీవీ అన్నపురెడ్డిపల్లి
ద్వితీయ: నవభారత్ పబ్లిక్ స్కూల్ పాల్వంచ

గాత్ర సంగీతం సోలో
ప్రథమ: సేవిత శ్రీ వైష్ణవి, నవభారత్ పబ్లిక్ స్కూల్
ద్వితీయ: కే.శ్రీనిధి, బిపిఎల్ స్కూల్ సారపాక,

గాత్ర సంగీతం గ్రూప్
ప్రథమ: నవభారత్ పబ్లిక్ స్కూల్ పాల్వంచ
ద్వితీయ: బిపిఎల్ స్కూల్ సారపాక

వాద్య సంగీతం–మెలోడీ
ప్రథమ: డి. భావన, అటామిక్ ఎనర్జీ సెంట్రల్ స్కూల్ అశ్వాపురం
ద్వితీయ: ఎం.వర్షిత్, రెజీనా కాన్వెంట్, పాల్వంచ
ప్రోత్సాహక బహుమతి: ఎం ప్రణవ్ కుమార్, త్రివేణి స్కూల్

వాద్య సంగీతం –రిథమిక్
ప్రథమ: జి అభినవ్ భవన్, అటామిక్ ఎనర్జీ సెంట్రల్ స్కూల్ అశ్వాపురం



వాద్య సంగీతం గ్రూప్:
ప్రథమ: అటామిక్ ఎనర్జీ సెంట్రల్ స్కూల్ అశ్వాపురం

సాంప్రదాయ కథలు:
ప్రథమ: తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ భద్రాచలం
ద్వితీయ: నవభారత పబ్లిక్ స్కూల్ పాల్వంచ

ఈ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే కళా ఉత్సవ పోటీల్లో పాల్గొంటారని డీఈవో తెలిపారు.

# ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ..

- ప్రజా పాలనలో ప్రజల ఆకాంక్షలకు ప్రాధాన్యం..
- రైతు సంక్షేమానికి తెలంగాణ కేరాఫ్గా నిలుస్తోంది..
- అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసమే కుల గణన..
- తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 17,**
తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్ మరియు చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన మంత్రి కి ఇల్లందు క్రాస్ రోడ్ లో గల సింగరేణి గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐ డి ఓ సి కార్యాలయం లో జాతీయ పతాక ఆవిష్కరణ లో కార్యక్రమానికి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జాతీయ పతాక ఆవిష్కరణ చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ప్రజలకు తన సందేశాన్ని అందించారు.. ప్రజా పాలన దినోత్సవం తెలంగాణ చరిత్రలో గర్వకారణమైన రోజు అని, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాదు సంస్థానం భారతదేశంలో కలిసిన చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేస్తుందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులు, ప్రజా పోరాట యోధుల త్యాగం వల్లే నేడు ప్రజాస్వామ్య విలువలు స్థిరపడ్డాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజలే పాలకులు, ప్రజలే అధిపతులు అనే స్ఫూర్తిని ఈ రోజు అందరికీ గుర్తు చేస్తుందని అన్నారు.

రాష్ట్ర అభివృద్ధి పట్ల ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. విద్యుత్తు, నీటిపారుదల, వ్యవసాయం, పరిశ్రమలు, ఐటీ, ఉపాధి, సంక్షేమ రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. ఇందిరమ్మ ప్రజా పాలనలో ప్రజల హక్కులు కాపాడబడుతున్నాయని, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాల ద్వారా రైతు సంక్షేమానికి తెలంగాణ కేరాఫ్గా నిలిచిందని పేర్కొన్నారు.

జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ.. సీతారామ ప్రాజెక్ట్తో నీటి కల నెరవేరిందని, ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ స్థాపనతో జిల్లాకు ఖ్యాతి తెచ్చిందని, భద్రాచలానికి రాకపోకల సౌకర్యం కల్పించేలా రైల్వే లైన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్, రింగ్ రోడ్, బైపాస్ రోడ్, నేషనల్ హైవే పనులు కూడా ప్రగతిలో ఉన్నాయని వివరించారు. సింగరేణి సంస్థను బలోపేతం చేయడం, భవిష్యత్లో థర్మల్ సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం పట్ల ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

తరువాత ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి , విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భగవాన్ విరాట్ విశ్వకర్మ గారు విశ్వశిల్పి, దేవశిల్పి, ఆకాశానికి, భూమికి, దేవాలయాలకు, రథాలకు, ఆయుధాలకు రూపకర్తగా నిలిచారని వివరించారు. దేవతలకు కావలసిన నిర్మాణాలు, నగరాలు, ఆభరణాలు, శిల్పకళా నిర్మాణాలు అన్నీ విశ్వకర్మ గారి సృష్టి ఫలితమని ఆయన అన్నారు. విశ్వకర్మ గారి ఆవిష్కరణలు, శిల్పకళ, శ్రమ విలువను గుర్తిస్తూ ఆయనను అద్యబ్రహ్మగా పూజిస్తున్నామని తెలిపారు.

బడుగు బలహీన వర్గాలు, కూలీలు, శ్రమజీవులు, చేతివృత్తిదారుల ప్రతిభ, కృషి వల్లే సమాజం ముందుకు సాగుతుందని, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. బీసీల కుల గణన కూడా ఈ వర్గాలకు గౌరవప్రదమైన స్థానం కల్పించడానికి చేపట్టిన ఒక చారిత్రక అడుగు అని తెలిపారు. ఈ కుల గణనను అందరూ సమర్పించి అక్కడకు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు, కేంద్ర ప్రభుత్వం దీనికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.సంక్షేమ పథకాలు ప్రతి వర్గానికి చేరేలా చూడటం మనందరి బాధ్యత అని మంత్రి గారు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, బీసీ సంఘం నాయకులు వెంకటాచారి , వారాధి సత్యనారాయణ , బసవపాత్రుని తిరుపతి , వారాధి రామాచారి , బి. సాంబయ్య , ఎస్. కృష్ణమాచారి , కూరపాటి లింగాచారి , పొడిచేటి వెంకటాచారి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీసులో ప్రజాపాలన గణతంత్ర దినోత్సవ జండా ఆవిష్కరణ.

జెండా ఆవిష్కరించిన స్పెషల్ ఆఫీసర్ జగన్నాథ్ సార్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం బాలరాజు సెప్టెంబర్ 17** :యాదాద్రి భువనగిరి జిల్లా మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీసులో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుక సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ జగన్నాథ్ సార్ పాల్గొని ఎండిఓ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసినారు ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### చింతకాని మండల బి.జె.పి నాయకుల ఆధ్వర్యంలో

## తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం



**సీ కె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య :**ఈరోజు తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం పురస్కరించుకొని చింతకాని మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కన్వీనర్ గా కోరిపల్లి శ్రీను ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అనగాని రామారావు చెన్నూరి నాగచారి వలనకొండ నరసింహారావు

కిసాన్ మోర్చా నాయకులు పులి ప్రవీణ్ యువ మోర్చా మండల అధ్యక్షులు సత్తెనపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు

## కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే తెలంగాణ ను భారత్లో విలినం చేశారు-ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 17. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటా చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి పార్టీని తిప్పి కొట్టండి – సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

వలిగొండ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ–సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా పార్టీ నూతన ఆఫీస్ స్థలంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటాలు నిజాం నవాబుకు వ్యతిరేకంగా పీడిత తాడిత, వ్యవసాయ కూలీలు, కార్మికులు అనేకమంది ఈ పోరాటంలో నైజాముకు వ్యతిరేకంగా పోరాడడం జరిగింది. భూమికోసం ,భుక్తి కోసం జరిగిన పోరాటంలో 4500 మంది ప్రాణాలు అర్పించారు 3000 గ్రామాలు గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేసుకొని గ్రామాలను కాపాడుకోవడం జరిగింది. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన కమ్యూనిస్టు యోధులు అని అన్నారు. కావాలని బిజెపి ప్రభుత్వం స్వాతంత్ర పోరాటంలో గాని,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో గాని ఎక్కడ కూడా ఇసుమంత పోరాటంలో పాల్గొనని దాఖలాలు కూడా లేని పార్టీ ఇవాళ బీజేపీ వాళ్లు మతానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంగా చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఎర్రజెండా పార్టీలను ధ్వంసం చేయాలని పూనుకున్నారు ఇలాంటి దృశ్చర్యలకు పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వం నికి హితావుపలికారు

సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో వలిగొండ ప్రాంతం కూడా ఒక పోరాట కేంద్రంగా పనిచేసిందని నైజాం నవాబు రజాకారులకు వ్యతిరేకంగా వేములకొండ, అరూరు, పులిగిల్ల, సుంకిషాల అనేక గ్రామాలలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన దాంట్లో కమ్యూనిస్టు పార్టీ అగ్ర భాగాన నిలిచిందని అన్నారు ఆరూరు గ్రామంలో సాయిధ పోరాట స్తూపాల వద్ద నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, ఎలగందుల అంజయ్య, పోలేపాక యాదయ్య, బాలగోని సత్యనారాయణ, నరిగే యాదయ్య,బొడిగ సుదర్శన్,కట్ల యాదగిరి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహ చారి, సుద్దాల సాయికుమార్,మేడి దేవేందర్, బత్తుల బిక్షపతి, యాస జనార్దన్ రెడ్డి, సలిగంజి కృష్ణ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## రాజేశ్వరపురం ఎస్సి బాలుర వసతి గృహ సమస్యలను పరిష్కరిస్తాం..

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి నేలకొండపల్లి, సెప్టెంబర్-17:**రాజేశ్వరపురం ఎస్సి బాలుర వసతి గృహ సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపన ల పర్యటన సందర్భంగా మంత్రి, వసతి గృహాన్ని సందర్శించారు. వసతి గృహంలో నీటి శుద్ధి యంత్రం ( ఆర్వో ప్లాంట్) ఏర్పాటునకు, ప్రహరీ గోడ తక్షణ నిర్మాణానికి మంత్రి హామీ ఇచ్చారు. రెండో విడతలో అదనపు గదుల నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు ఈ దిశగా మంత్రి ఆదేశాలు జారీచేశారు. బాగా చదువుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు. వసతి గృహ సమస్యలను వసతి గృహం సంక్షేమాధికారి ఎం.ఏ రవూఫ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# వీరోచిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి మతం రంగు పులిమితే చరిత్ర హీనులవుతారు.

- తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మీ పాత్ర ఎక్కడ బిజెపి సమాధానం చెప్పాలి..
- వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర చెరిపివేస్తే చెరిగిపోయేది కాదు.
- పేదలకు భూ పంపిణీ చేసి ఆత్మగౌరవాన్ని పెంచింది కమ్యూనిస్టులే.
- 4000 మంది కమ్యూనిస్టు యోధుల బలిదానమే వీర తెలంగాణ పోరాటం...
- ఎండి. జహంగీర్ రాష్ట్ర కార్యదర్శివర్గ. సభ్యులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 17.** వలిగొండ మండల కేంద్రంలోని "వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ

వీర తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం ప్రపంచంలో ఎన్నో పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందన్నారు నాడు తెలంగాణ ప్రాంతంలో దొరలు, జాగిర్దారులు, పటేల్ పట్వారిలు, నైజాం రజాకారు యూనియన్ సైన్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి జరిపిన మహోన్నత పోరాటమన్నారు ఈ పోరాటం దోపిడీ, పీడనలను,వెట్టి చాకిరిని నిర్మూలించడమే కాకుండా ప్రజలకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందన్నారు సుమారు 4000 మంది రక్త తర్పణతో లక్షలాధి ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిపెట్టిందన్నారు నాడు విసునూరు రామచంద్రారెడ్డి, జన్నారెడ్డి ప్రతాప్ రెడ్డి లాంటి దుర్మార్గులను తరిమికొట్టిన చరిత్ర సాయుధ రైతాంగ పోరాటమన్నారు ఆ పోరాటానికి నాయకత్వం వహించింది కమ్యూనిస్టులు మాత్రమేనని పోరాట చరిత్రను గుర్తు చేశారు

కమ్యూనిస్టుల నాయకత్వాన 3000 గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు సాధించిపెట్టిందనారు ఈ పోరాటం ప్రజాస్వామ్యాన్ని కాపాడిందన్నారు,భూ పంపిణీ ద్వారా లక్షలాది మంది పేదలకు భూమిని సాధించి పెట్టిందన్నారు,కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడే ధైర్యాన్ని అందించిందన్నారు 1946 లోనే మహిళలకు సమాన అవకాశాలు ఇచ్చి మహిళల్ని కథనరంగంలో కార్యోన్ముఖులను చేసి వారిని నాయకత్వ స్థానంలోకి తీసుకువచ్చిందన్నారు మల్లు స్వరాజ్యం,ఆరుట్ల కమలాదేవి లాంటి వీరనారులను తయారు చేసిందన్నారు పేదలకు, ముఖ్యంగా మహిళలకు విద్యను అందించే విషయంలో ఆంధ్ర మహాసభ నాయకత్వంలో వయోజన విద్యాను ప్రారంభించి లక్షలాది గ్రామాల్లో చదువు చెప్పిందన్నారు ఈ పోరాటం ద్వారా అనేకమంది కవులు కళాకారులు ముందుకు వచ్చారని బండి యాదగిరి,సుద్దాల హనుమంతు,సి నారాయణరెడ్డి,కాలోజి నారాయణరావు లాంటివారు అనేకమంది సాయుధ రైతాంగ పోరాటంలో ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు

ఘనమైన చరిత్ర కలిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింలు గొడవగా వక్రీకరణ చేయాలని భావిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ లకు ఈ పోరాటంతో ఎలాంటి సంబంధం లేదన్నారు

వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పులిమితే చరిత్ర హీనులవుతారని అన్నారు 4000 మంది కమ్యూనిస్టు యోధుల బలిదానమే వీరోచిత సాయిధర రైతాంగ పోరాటమని గుర్తు చేశారు నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాడుతున్న సమయంలో బ్రిటిష్ వారివంతన చేరిన గాడ్సే సావర్కర్ల వారసులు బిజెపి ఆర్ఎస్ఎస్ సంగుపరివారశక్తులు అన్నారు ప్రపంచ చరిత్రలో వీరోచిత స్థానం కలిగిన వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ఎవరో చెరిపేస్తే చెరిగిపోయేది కాదని ఆ చరిత్రను ముందుకు తీసుకెళ్లే అనేకమంది నాటి పోరాట వారసులు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఉన్నారన్నారు ప్రజలు ఉన్నంతవరకు ఈ చరిత్ర ఉంటుందని ఈ పోరాట చరిత్రను గ్రామ గ్రామాన నేటి తరానికి అందించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై వారి వారసులపై ఉందన్నారు మత చిచ్చు రేపి తమ పబ్బము గడుపుకోవాలని చూస్తున్న మతోన్మాదముకలకు వ్యతిరేకంగా పోరాడినప్పుడే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుల వారమవుతామని, మతోన్మాదంపై పోరాడాలని పిలుపునిచ్చారు

ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, గడ్డం వెంకటేశం,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్,పట్టణ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, పిఎన్ఎమ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటేపాక శివకుమార్,ఈర్లపల్లి ముత్యాలు,పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య వేముల లక్ష్మయ్య, శీలం ఇందిర,నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి,రోండి మల్లేష్,రుద్రపల్లి రామలింగం,బిక్షపతి,శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన భద్రాచలం చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),సెప్టెంబర్ 17,** హైదరాబాద్‌లో జరిగిన హెచ్‌పిఎ వన్డే క్రికెట్ లీగ్‌లో భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం యువ క్రీడాకారులు తమ ప్రతిభ చాటారు. భద్రాచలం చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీకి చెందిన నక్కరి రిత్విక్ 66 పరుగులు, విశాల్ 81 పరుగులు రాణించగా, చరణ్ 5 వికెట్లు తీసి జట్టు విజయానికి ప్రధాన కారణమయ్యారు. గతంలోనూ ఈ అకాడమీ నుంచి మాన్విత్ యాదవ్, అనన్య యాదవ్, గురు, విద్వాన్ లాంటి ఆటగాళ్లు రాష్ట్ర స్థాయి జట్లకు ఎంపిక కావడం గమనార్హం. తాజా విజయాలతో రిత్విక్, విశాల్, చరణ్ లాంటి క్రీడాకారులు కూడా భద్రాచలానికి మంచి పేరు తెచ్చారు. వీరిని అభినందించిన చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ తేజ మాట్లాడుతూ వచ్చే నెలలో జరగబోయే రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో కూడా మా శిష్యులు విజయాలు సాధించి అకాడమీకి, భద్రాచలాని కి గౌరవాన్ని తీసుకువస్తారని నమ్ముతున్నానన్నారు. భవిష్యత్తులో భద్రాచల క్రికెటర్లకు జాతీయ స్థాయి అవకాశాలు లభించేలా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

### నాగులవంచ ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మరియు చింతకాని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

## యాంటి డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రామ్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.జి పిచ్చయ్య**

ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగలపంచ లో ఎన్ఎస్ఎస్ మరియు చింతకాని పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చింతకాని పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఐ సువర్ణ బాబు గారు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాటులకు డ్రగ్స్కు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తు నిర్మించాలని సూచించారు. అదేవిధంగా మరొక అతిథి చింతకాని పిహెచ్సి డాక్టర్ వేణుమాధవ్ గారు మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ బాబు గారు తల్లిదండ్రులు మరియు గురువులు మాటలు పాటిస్తూ ఉన్నత శిఖరాన్ని అధిరోహించాలని సూచించారు

ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ జి మల్లయ్య కళాశాల అధ్యాపకులు వరప్రసాద్ . అయుబు కృష్ణార్జున వెంకటరెడ్డి విజయ్ రాంబాబు నాగేశ్వరరావు ఐలేశ్వర్ శ్రీనివాసరావు వీరాంజనేయులు ఉష వేణుగోపాల్ పాల్గొన్నారు

# భార్యను చంపిన భర్త

- కనికరం చూపని భర్త
- వద్దు అని వేడుకున్న దయ చూపను భర్త
- అనాథలైన ముగ్గురు పిల్లలు...
- కరున్నించని కర్కశ మనస్కుడు
- భార్యను చంపి అత్తమామలకు ఫోను

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 17,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన ఈ ఘటన కలకలం రేపుతుంది భర్తని ఎంతో అన్యోన్యంగా చూసుకునే ఆ భార్య ఇక లేదు అనే వార్త విన్న గుండెలు అవిసెలా రోదిస్తున్నది. "అమ్మ అమ్మ అంటూ పిల్లలు ఆర్తనాధాలతో ఏడ్పులు "

"అమ్మ లే మనం ఆడుకుందాం అంటూ కన్నీరు పెడుతున్న చిన్నారులు " ఆ చిన్నారుల రోదన చూస్తే కన్నీళ్లు ఆగాని వైనం. ఆ ప్రబుద్ధుడు కామాంధుడు కనికరం చూపక భార్యను కర్కశంగా కొట్టి చంపిన

**భర్త. వివరాలలోకి వెళితే :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామానికి చెందిన పింగిలి శ్రీనివాస్ నవ్యశ్రీ ఇద్దరు భార్యాభర్తలు . ఎంతో అన్యోన్యంగా గత పది సంవత్సరాల నుంచి సాగుతున్న కాపురంలో చిచ్చు పెట్టింది ఎవరు? ఆ భార్యకు ఆ భర్త అంటే ఎంతో ప్రేమ. గత కొంతకాలంగా పింగిలి శ్రీనివాస్ ప్రవర్తనలో లోపం వచ్చింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక ఐ టి సి కర్మాగారం లో హొటల్లో పని చేస్తూ జీవనం సాగిస్తూ ఉన్నారు. ఆ ప్రబుద్ధుడి ఆగడాలు గంగోలు లో ఉంటే సాగవని అక్కడి నుండి మఖ%శీ% మార్చి సారపాక మసీదు లైన్ లో మార్చాడు. అందరితో అన్యోన్యంగా ఆప్యాయంగా అణుకువగా ఉండటం ఆ భర్తకు నచ్చలేదు. భార్యపై కసిపించుకొని అనునిత్యం ఆమె కదలికలను పరిశీలన చేస్తూ ఉండేవాడు. ఇదే అదునుగా ప్రతి విషయం పింగిలి శ్రీనివాస్ అక్కకు చరవని లో చరవేస్తూ అక్క ఆడబిడ్డ వాళ్ళ దగ్గరకు వచ్చి ఆమెను చిత్రహింసలకు గురి చేస్తూ ఉండేది ఈ విషయాన్ని నవ్య శ్రీ తన తల్లిదండ్రులకు ఎన్నోసార్లు విన్నవించగా తల్లిదండ్రులు నచ్చజెప్పి భర్తతో కాపురం చేయమని చెప్పేవారు తల్లిదండ్రుల మాటలే నేడు నవ్యశ్రీ జీవితానికి శాపంగా మారాయి. 10 సంవత్సరాలుగా కలిసి కాపురం చేసిన భార్యతో గత కొంతకాలంగా వాగ్వాదాలకు దిగుతూ భార్యను చిత్రహింసలకు గురి చేసేవాడు . ఎన్నిసార్లు వద్దు అని వారించినా భర్త వినకుండా పదేపదే ఆమెను కొడుతూ మానసికంగా శారీరకంగా ఇబ్బందులు పాలు చేస్తూ ఆనందాన్ని పొందుతూ ఉండేవాడు. ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చిన తల్లి పై జాలి చూపని ఆ భర్త పిల్లల జీవితాలలో బుగ్గిపాలు పోసిన తండ్రిగా మిగిలిపోయాడు. పిల్లల అర్ధనాగాలకు కన్నీళ్లకు దిక్కెవరు వారి కన్నీరు తుడిచే తల్లి ఇక లేదు అని తెలిసిన వార్త వారు పెట్టిన కన్నీళ్లు ఎదుటివారి గుండెలను అవిశేలా చేశాయి. బతుకమ్మ సంబరాల వేడుకలో భాగంగా సారపాక లో దేవాలయంలో ఆ ప్రాంత మహిళలతో పాటు కలిసి మంగళవారం నాడు ఆమె కోలాటపాటలలో నృత్యం చేస్తూ అందరిని ఆనందపరిచింది. అందరికీ కోలాటం నేర్పుతూ నిత్యం సందడి చేస్తూ ఉండేది నవ్య శ్రీ. అంతలో ముంచుకొచ్చిన ఓ పెను తుఫాను ఆమె జీవితంలో భర్త రూపంలో శాసించింది. మంగళవారం అర్ధరాత్రి భార్యతో వాగ్వాదానికి దిగి భార్యను బలంగా తలపై కొట్టడంతో ఆమె అక్కడికక్కడే శ్రో కోల్పోయింది ఈ విషయాన్ని శ్రీనివాస్ బావమరుదులు సాయికుమార్ నవీన్ కుమార్ లకు చేరవేశాడు ఆసుపత్రికి తీసుకు వెళ్తున్నానని నమ్మబలికించి రాత్రికి రాత్రి హడావిడి చేశాడు చనిపోయిన తన భార్యను ఆటోలో ఎక్కించుకొని ఓ ప్రైవేట్ ఆర్ఎంపీ వద్దకు తీసుకువెళ్లగా అతని సలహాలు సూచనల మేరకు భద్రాచలం ఏరియా హాస్పిటల్ కి తీసుకువెళ్లి వైద్యం చేపిస్తున్నట్టు నటించి



వారి



అత్తమామలను నమ్మించాడు. వారు హారాలు తీసి వివరాలు సేకరించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించుకున్నారు. ఈ విషయంపై శ్రీనివాసుని బావమరుదులు నిలదీయగా నా జీవితం నాశనమైపోతుంది నాపై జాలీ దయ చూపండి అంటూ వారిని వేడుకుంటున్నారు. ఈ విషయంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం హరిజనవాడ గ్రామస్తుల స్పందించి ఆ ప్రబుద్ధుడికి బుద్ధి చెప్పాలరు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఏరియా హాస్పిటల్ నుంచి శ్రీనివాస్ తన భార్య మృతదేహాన్ని ఎవరికీ చెప్పకుండా అంబులెన్స్ లో ఎక్కించుకొని ధైర్య సాహసాలతో తన ఊరికి వెళ్లి అంతిక్రియలు ప్రారంభించలని భావించిన ఆ మహానుభావుడు. తగిన రీతిలో గుణపాఠం జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 17,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం విద్యానగర్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం లో దళిత జర్నలిస్ట్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ ఆధ్వర్యంలో పదవ రాష్ట్ర మహాసభ పోస్టర్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్న ఆధ్వర్యంలో పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తున్న దళిత వర్కింగ్ జర్నలిస్టులకు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని జర్నలిస్టులసమస్య లా కొరకు హక్కుల కొరకు ఈనెల 19వ తేదీన రవీంద్ర భారతిలో జరగబోతున్న పదవ మహాసభను జయప్రదం చేయాలని కోరారు, జర్నలిస్టుల డిమాండ్స్ నెరవేర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు నాయకులు మీడియా మిత్రులు పాల్గొన్నారు

## తల్లాడ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ దాడులు ....

- భూభారతి రిజిస్ట్రేషన్ కై రూ .10,000 లంచం డిమాండ్..



**తల్లాడ సెప్టెంబర్ 17, .సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** ఏసీబీ ఏసీపీ వై రమేష్ నేతృత్వంలో తల్లాడ ఎమ్మార్వో కార్యాలయంలో బుధవారం ఏసీబీ దాడులు నిర్వహించారు భూభారతి రిజిస్ట్రేషన్ కోసం ఓ రైతు వద్ద నుంచి15. కుంటల రిజిస్ట్రేషన్ కొరకు రూ .10,000 లంచం తీసుకుంటుండగా తాసిల్దార్ వంకాయలపాటి సురేష్ కుమార్,ఆర్ ఐ మాలోతు భాస్కర్ నాయక్,ధరణి ఆపరేటర్ బానోతు శివాజీ రాథోడ్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఈ సందర్భంగా ఏసీబీ ఏసీబీ వై. రమేష్ ప్రభుత్వ పరమైన ఎటువంటి పనైనా ఎవరని ఆశ్రయించకుండా ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వకుండా నిర్భయంగా ఉపయోగించుకోవచ్చని ఈ విషయంలో ఏ ఒక్కరూ భయపడనవసరం లేదని ప్రతి ఒక్కరూ పని మీ హక్కుగా భావించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారుద

## చింతకాని పోలీస్ స్టేషన్లో ప్రజా పాలన దినోత్సవం వేడుక



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :**చింతకాని పోలీస్ స్టేషన్లో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు ఎస్సై నాగుల మీరా ఆధ్వర్యంలో జరిగినయి ఈ సందర్భంగా జండా వందనం సందర్భంగా జెండాను ఎస్సై నాగుల మీరా ఎగరవేసినారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఏదులాపురం కమిషనర్ కు మంత్రి పొంగులేటి పరామర్శ



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి తండ్రి ఇటీవల అకాల మరణం చెందారు. ఈ విషాద వార్త తెలిసిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం రాత్రి ఖమ్మం శ్రీరామ్ హిల్స్ లోని వారి నివాసానికి వెళ్లారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులు ధైర్యం కోల్పోకుండా ముందుకు సాగాలని సూచించారు. దుఃఖంలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చారు.

# కాళేశ్వరం లక్ష కోట్ల మోసం...
# పేదల ఇళ్లే నిజమైన అభివృద్ధి : మంత్రి పొంగులేటి





**సికె న్యూస్ ప్రతినిధి నేలకొండపల్లి :** పాలేరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నేలకొండపల్లి మండల పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముఠాపురం గ్రామంలో రూ.15 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాజేశ్వరపురం గ్రామంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కొత్తకొత్తూరు గ్రామంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభించి, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. భైరవునిపల్లి గ్రామంలో రూ.4.5 కోట్లతో బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదే విధంగా నేలకొండపల్లి మండల కేంద్రంలో రూ.6.5 కోట్లతో ఏర్పాటు చేసిన జంక్షన్ అభివృద్ధి పనులు, సెంట్రల్ లైటింగ్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ... "ఎప్పటి నుంచో సెంట్రల్ లైటింగ్ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. గతంలో పనులు సగంలో వదిలేశారు. మేము ఆరున్నర కోట్ల రూపాయలు శాంక్షన్ చేయించి పనులు పూర్తి చేశాం. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముందుకు సాగుతున్నాం. పేదల సంక్షేమమే మా ధ్యేయం. ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 11 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశాం. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలు అందించాం" అని తెలిపారు. "వరి వేస్తే ఉరి అన్న దొర పాలనలో రైతు ఇబ్బందులు పడ్డాడు. ఇందిరమ్మ ప్రభుత్వం కాలంలో రైతుకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ఇచ్చాం. కానీ ఇళ్లు ఇస్తే కమీషన్ రాదనే కేసీఆర్, లక్ష కోట్లతో కాళేశ్వరం మోసం చేశాడు. పేదల ఇళ్లే నిజమైన అభివృద్ధి, ప్రజలే మా బలం" అని పేర్కొన్నారు.

# శభాష్ డాక్టర్ రామకృష్ణ...

- 08 ఏళ్ల గౌతమ్ ప్రాణాలు కాపాడిన భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యులు...
- స్క్రూడ్రైవర్ మింగిన, ఏ ఎస్ ఆర్ జిల్లా గన్నవరం గ్రామానికి చెందిన గౌతమ్.. ప్రాణాపాయ స్థితిలో భద్రాచలం ఆసుపత్రికి వచ్చిన వైనం...
- మూడు గంటల శ్రమించి ఆపరేషన్ చేసి గౌతమ్ ప్రాణాలు కాపాడిన ప్రభుత్వ వైద్యులు...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 17,**భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో, ఒక కష్టతరమైన ఆపరేషన్ చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి సీతారామరాజు జిల్లా గన్నవరం గ్రామానికి చెందిన గౌతమ్ అనే 8 ఏళ్ల బాలుడి ప్రాణాలు కాపాడిన భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ మరియు వైద్యులు, సిబ్బంది.. గన్నవరానికి చెందిన 8 సంవత్సరాల గౌతమ్ ఆడుకుంటున్న క్రమంలో స్క్రూ డ్రైవర్ మింగడంతో, విపరీతమైన కడుపునొప్పి రావడంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వెనువెంటనే తీసుకురావడంతో ఆ కండిషన్ లో ఉన్న ఆ బాలుడిని పరీక్షించి, వెంటనే స్పందించి సంబంధిత పరీక్షలు నిర్వహించి, పేగులో ఇరుక్కుపోయిన 6 సెంటీమీటర్ల స్క్రూ డ్రైవర్ ను గంటల సమయం శ్రమించి తొలగించి భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రామకృష్ణ, మరియు వైద్యులు మరియు సిబ్బంది సహాయంతో విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించి ఆ స్క్రూ డ్రైవర్ ను బయటికి తీసి గౌతమ్ ప్రాణాలు కాపాడారు, లక్షల రూపాయలు ఖర్చు అయ్యే ఆపరేషన్ ఎటువంటి రూపాయి కూడా ఖర్చు కాకుండా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భద్రాచలంలో నిర్వహించిన వైద్యులకు, మరియు సిబ్బందికి బాలుడు కుటుంబ సభ్యులు, మరియు వారి గ్రామస్తులు, కృతజ్ఞతలు తెలుపుకున్నారు.. ఇంతటి మంచి కార్యక్రమానికి పూనుకున్న భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ మరియు, వైద్యులు, సిబ్బందికి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి...




# కైకొండాయిగూడెం అభివృద్ధికి శ్రీకారం



### రూ.3.10 కోట్ల సీసీ రోడ్లకు శంకుస్థాపన

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** పాలేరు నియోజకవర్గంలోని ఒకటవ డివిజన్ కైకొండాయిగూడెంలో బుధవారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా రూ. 1.34 కోట్ల అంచనా వ్యయంతో రైల్వే కాలనీలో , రూ. 1.76 కోట్ల అంచనా వ్యయంతో కేఆర్ఆర్ ఫంక్షన్ హాల్ రోడ్డులో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.3.10 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మంత్రి పొంగులేటి సంబంధింత కాంట్రాక్టర్లను ఆదేశించారు. "ప్రతి కాలనీ, ప్రతి వీధిలో మౌలిక వసతులు సమకూర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్ల పనులను వేగంగా పూర్తి చేస్తాం అని మంత్రి తెలిపారు.

# ఆపదలో అండగా నిలిచిన పీఎస్ఆర్ ట్రస్ట్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం రూరల్ :** ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనలతో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి సేవా కార్యక్రమం చేపట్టింది. ఖమ్మం రూరల్ మండల పరిధిలో సెప్టెంబర్ 1 నుంచి 10 వరకు మరణించిన పలు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు దుఃఖంలో మునిగిన కుటుంబాలను పరామర్శిస్తూ.... వారికి అండగా నిలిచారు. ఆపద సమయంలో తోడుగా నిలిచిన ఈ సహాయం పట్ల బాధిత కుటుంబాలు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొండాపురం, తల్లంపాడు, ఎం.వి. పాలెం, మంగళగూడెం, కామంచికల్, గోళ్ళపాడు, పల్లెగూడెం తదితర గ్రామాలకు ఈ సాయం అందింది.

